క్లుప్తంగా

బీజేపీని ఓడించాలి



మాట్లాడుతున్న శోభనాద్రీశ్వరరావు

మక్కువ: మండలంలోని దుగ్గేరు ప్రాంతాన్ని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులను కాలరాస్తున్న బీజేపీను ఎన్నికల్లో ఓడించాలని, అరుకు పార్లమెంటరీ స్థానానికి ఐఎన్‌డీఐఏ బలపరిచిన సీపీఎం అభ్యర్థి అప్పలనర్సను గెలిపించాలని కోరారు. ఆయన వెంట భారత్ బచావో నాయుకులు కె.విజయరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి బండ్ల శ్రీనివాస్, రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.ఝాన్సి, జిల్లా అధ్యక్షుడు ఊయక ముత్యాలు ఉన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



వేతనదారులతో మాట్లాడుతున్న ఏపీడీ రమేష్‌రామన్న

మక్కువ: మండలంలోని శంబర, దేవరశిర్లాం గ్రామాల సమీపంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఏపీడీ రమేష్‌రామన్న మంగళవారం పరిశీలించారు. వేతనదారుల మస్తర్లు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేయాలన్నారు. పనులకు వచ్చేటప్పుడు తాగునీరు వెంట తెచ్చుకోవాలని సూచించారు. కొలతల ప్రకారం పనులు చేపడితే గరిష్టంగా రూ.300 వేతనం పొందవచ్చన్నారు. ఆయన వెంట క్లస్టర్ ఏపీఓ జి.నాగలక్ష్మి, ఏపీఓ శంబంగి ఈశ్వరమ్మ ఉన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రాజేష్

సీతానగరం: ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై ఎం.రాజేష్ అన్నారు. మండలంలోని కాశీపేటలో ఓటు హక్కు వినియోగంపై మంగళవారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

బాలిక అదృశ్యంపై కేసు

కురుపాం: మండలంలోని జి.శివడ పంచాయతీ మధురవలస గ్రామానికి చెందిన బాలిక ఏప్రిల్ 25వ తేదీ నుంచి అదృశ్యమైనట్టు తండ్రి నీలకంఠాపురం పోలీస్‌స్టేషన్‌లో ఏప్రిల్ 29న ఫిర్యాదు చేసినట్టు ఎస్‌ఐ నీలకంఠారావు తెలిపారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

రాష్ట్రాభివృద్ధికి ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి

- పార్వతీపురం పట్టణంలో ఎమ్మెల్యే జోగారావు ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు



పార్వతీపురంటౌన్: బంగారమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్దామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. పట్టణంలోని 19, 9వ వార్డుల్లో, మండలంలోని బొడ్డవలస, టోంకి, సంగంధోరవలస, టేకులోవ, బిత్తరటోంకి, టిడికివలస, కొరసవానివలస గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పట్టణంలోని బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గడపగడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. ప్రతీ గడపలో ఎమ్మెల్యేకు, వైఎస్సార్‌సీపీ నాయకులకు మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ.. గత ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతీ హామీని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు మరోసారి బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రజలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యులు కొయ్యాన శ్రీవాణి, పురపాలక సంఘం చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, ఎంపీపీ మజ్జి శోభారాణి, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, వైస్ ఎంపీపీలు సిద్ద జగన్నాథరావు, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, స్థానిక కౌన్సిలర్ తెలుగు బొదయ్య, సచివాలయం కన్వీనర్లు చందక సూర్యప్రకాష్, వేణుకుమారి, ఆశవు సర్వేశ్వరరావు, పలు వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్వతీపురంటౌన్: టేకులోవలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు



పార్వతీపురంటౌన్: పట్టణంలోని 19వ వార్డులో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

చంద్రబాబు మాయమాటలు నమ్మి

మోసపోవద్దు

- మక్కువలో డిప్యూటీ సీఎం రాజన్నదొర ఎన్నికల ప్రచారం
- అడుగడుగునా ప్రజల నీరాజనాలు



మక్కువ: కొయ్యానపేటలో డిప్యూటీ సీఎం రాజన్నదొరకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



మక్కువ: కంచేడువలసలో ఎన్నికల ప్రచారం చేస్తున్న రాజన్నదొర

మక్కువ: చంద్రబాబునాయుడు మాయమాటలు నమ్మి మోసపోవద్దని డిప్యూటీ సీఎం, మంత్రి రాజన్నదొర ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని కొయ్యానపేట, కంచేడువలస, వెంకటభైరిపురం, దేవరశిర్లాం, లోవరఖండి, దబ్బగెడ్డ, కోన, గోపాలపురం, తూరుమామిడి, బంగారువలస గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఇంటింటికీ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తనుజారాణిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఎన్నికల హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, ఇప్పుడు ఎన్నికలు రావడంతో ప్రజలను మభ్యపెట్టే హామీలతో మరోసారి మోసం చేసేందుకు వస్తున్నాడని అన్నారు. చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమేనని, సంక్షేమ పాలన కొనసాగుతుందని ప్రజలకు భరోసా ఇచ్చారు.

ఉప్పొంగిన అభిమానం

తమ ప్రియతమ నాయకుడు రాజన్నదొరపై 'మక్కువ'తో అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. గతంలో కంటే అధిక మెజార్టీతో రాజన్నను గెలిపించుకుంటామని అంటున్నారు. ప్రచారంలో జెడ్పీటీసీ, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, సర్పంచ్‌లు పోల ఉమామహేశ్వరి, మరడ వెంకటరత్నం, గేదల రాధిక, సీదరపు లక్ష్మి, రెడ్డి కృష్ణంనాయుడు, శంబంగి హరికృష్ణ, ఎంపీటీసీ వాసిరెడ్డి అప్పలనాయుడు, నాయకులు దాలినాయుడు, సంజీవునాయుడు, తీళ్ల రామకృష్ణ, బురిడి చిన్నారావు, సాయి, పకీరునాయుడు, వెంకటరమేష్, రౌతు లక్ష్మునాయుడు, తదితరులు పాల్గొన్నారు.



మక్కువ: గిరిజన గ్రామం లోవరఖండిలో మాట్లాడుతున్న రాజన్నదొర

మాట తప్పని నాయకుడు సీఎం జగన్



మురగడాంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, నాయకులు

బలిజిపేట: గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి, రాష్ట్రంలో పేదప్రజల ఆకలిమంటలను తీర్చిన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అటువంటి నాయకుడిని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ కోరారు. మండలంలోని మురగడాంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డిది మాట తప్పని వ్యక్తిత్వమని, మాట ఇచ్చాడంతే తప్పక నెరవేర్చుతారని అన్నారు. ఆయన్ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎ.రవికుమార్, ఎంపీపీ నాగమణి, దాసరి కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమాదేవి, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, జి.జగన్, ఎ.శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ లక్ష్మణరావు, ఎ.జగన్నాథం, ఎ.వెంకటరమణ, సీహెచ్.దయ, అచ్యుత, జేసీఎస్ కన్వీనర్ శ్రీరాములునాయుడు, సర్పంచ్‌లు కె.మోహనరావు, విజయ, ఎంపీటీసీ మల్లిక, జి.ప్రభావతి, రామకృష్ణనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు జి.పకీరునాయుడు, జి.శంకరరావు పాల్గొన్నారు.

ఇంటి వద్దే దివ్యాంగులకు పింఛన్

గుమ్మలక్ష్మీపురం: దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారికి మాత్రమే మే నెలకు సంబంధించిన పింఛన్ నగదు ఇంటి వద్దే అందజేయడం జరుగుతుందని ఎంపీడీఓ జి.జగదీష్ కుమార్ మంగళవారం తెలిపారు. పింఛన్ దారుల్లో దివ్యాంగులైన వారు, మంచానికే పరిమితమైన వారు మండలంలో 815 మంది ఉన్నారన్నారు. వీరి కోసం విడుదలైన నగదును పంచాయతీ కార్యదర్శులు, డీడీఓలు బ్యాంకుల నుంచి విత్‌డ్రా చేశారని, ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ నగదు అందజేస్తారని తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన మైనర్‌బాబు



వైఎస్సార్‌సీపీలో చేరిన శంబాన మైనర్‌బాబు

పార్వతీపురం టౌన్: పార్వతీపురం పురపాలక సంఘం 14వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు, గతంలో టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన శంబాన మైనర్‌బాబు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో సహకరించి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు కొయ్యాణ శ్రీవాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాజన్నదొరను ఆశీర్వదించండి



జగనన్నకు జై కొడుతున్న సారిక గ్రామస్తులతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి



8వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జర్జాపు సూరిబాబు, తదితరులు

సాలూరు:

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పీడిక రాజన్నదొరను ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపాలిటీలో మంగళవారం జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి గత టీడీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగనన్న అందించిన సంక్షేమాన్ని, నియోజకవర్గంలో రాజన్నదొర చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రజలకు మంచి చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను వివరించారు. టీడీపీ నాయకుల మోసపూరిత, అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రాజన్నదొరను, ఎంపీగా తనూజారాణిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రజలకు మంచి చేసే నాయకుడు రాజన్నదొర

సాలూరు రూరల్: ప్రజలకు మంచి చేసే నాయకుడు రాజన్నదొరను మరోసారి ఆదరించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి అన్నారు. మండలంలోని సారిక పంచాయతీ కుంబమడ, కొత్తూరు, బంగరుగుడ్డివలస గ్రామాల్లో మంగళవారం ఆమె ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. ఓటింగ్‌పై నమూనా ఈవీఎంతో ఓటర్లకు అవగాహన కల్పించారు. నియోజకవర్గంలో రాజన్నదొర చేపట్టిన అభివృద్ధిని వివరించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేగా రాజన్నదొరను, ఎంపీగా తనూజారాణిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజారావు, సువార్తరావు, పరిమళ, సువ్వాడ గణేష్, తదితరులు పాల్గొన్నారు.



రామాకాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు తాడ్డి రమణ, శంకరరావు, శేషు, తదితరులు

సంక్షేమానికి చిరునామా చెల్లెంపేట

- గ్రామంలో 159 కుటుంబాలకు గాను 151 కుటుంబాలకు సంక్షేమ ఫలాలు
- రూ.2.25 కోట్లతో గ్రామానికి రహదారి నిర్మాణం
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఇదంతా సాధ్యం

గ్రామంలో మొత్తం కుటుంబాలు	158
జనాభా	500 మంది
పథకాలు అందుకుంటున్న కుటుంబాల సంఖ్య	150
అర్హతలు లేకపోవడంతో సంక్షేమ పథకాలకు దూరంగా ఉంటున్న కుటుంబాలు	8



చెల్లెంపేట గ్రామం

బలిజిపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లా పరుగులు పెడుతోంది. అందుకు తార్కాణంగా చెల్లెంపేట గ్రామాన్ని చెప్పుకోవచ్చు. గతంలో ఈ గ్రామానికి వెళ్లేందుకు కనీసం రోడ్డు సదుపాయం ఉండేది కాదు. అత్యవసర సమయాల్లో ద్విచక్ర వాహనంపై వచ్చిపోయే అవకాశం కూడా లేదు. విద్యార్థులు చదువుకునేందుకు వెళ్లాలంటే నానా అవస్థలు పడేవారు. వర్షాకాలం వచ్చిందంటే నరకం చూసేవారు. ప్రభుత్వాలు మారినా గ్రామంలో నివసించేవారికి సంక్షేమ ఫలాలు అందని ద్రాక్షలా ఉండేవి. గ్రామంలో ఉద్యోగాలు పొందేవారి సంఖ్య అతి తక్కువ. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామంలో అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. అర్హత ఆధారంగా కుటుంబ సభ్యులకు వైఎస్సార్ ఆసరా, చేయూత, రైతుభరోసా, సున్నావడ్డీ, పింఛన్లు అందుతున్నాయి. రూ.1.35 కోట్లతో తుమరాడ జంక్షన్ నుంచి చెల్లెంపేట వరకు సుమారు 2.2 కిలోమీటర్లు, చెల్లెంపేట నుంచి అరసాడ జంక్షన్ వరకు రూ.90 లక్షలతో సుమారు 800 మీటర్ల మేర బీటీరోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామంలో సీసీరోడ్డు, కాలువలు నిర్మాణం చేపట్టారు. పథకాల కోసం ఎవరి చుట్టూ తిరగకుండా, లంచాల ఇవ్వకుండానే గ్రామంలోని ప్రతీ ఇంటికి నేరుగా సంక్షేమ పథకాలు అందుతుండడంతో పాటు గ్రామానికి రోడ్డు సౌకర్యం అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



పోలందొర దంపతులు

నా పేరు కె.పోలందొర. మాకు ఇద్దరు కుమారులు. నేను వ్యవసాయం చేసుకుంటూ మా ఇద్దరు పిల్లలను చదివించాను. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇద్దరికీ సచివాలయ ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పుడు మా కుటుంబం ఎంతో సంతోషంగా ఉంది. దీనికి కారణమైన జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం.



కొత్తగా నిర్మించిన బీటీ రోడ్డు

గతంలో లేని విధంగా పథకాలు



గతంలో ఏ ప్రభుత్వం అందించని పథకాలను ఈ ప్రభుత్వం అందిస్తోంది. నేరుగా మా ఖాతాలోకి సంక్షేమ పథకాల డబ్బులు జమ అవుతున్నాయి. పథకం కావాలని ఎవరి చుట్టూ తిరగలేదు. ఎవరికీ ఒక్క పైసా అయినా లంచం ఇవ్వలేదు. ఏ సాయం కావాలన్నా వలంటీర్లు చేసిపెట్టేవారు. ఈ ప్రభుత్వ పాలన ఎంతో బాగుంది. – సూరీదమ్మ, చెల్లెంపేట, బలిజిపేట మండలం

గ్రామస్తుల కలనెరవేరింది



గ్రామానికి బీటీ రోడ్డు సదుపాయం గ్రామస్తులకు ఒక కలలా ఉండేది. రోడ్డు లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. ఈ ప్రభుత్వంలో ఆ కల నెరవేరింది. స్థానిక ఎమ్మెల్యే జోగారావు మా గ్రామానికి రోడ్డు మంజూరు చేయించారు. గ్రామస్తుల తరపున ఆయనకు కృతజ్ఞతలు. – జి.శ్రీరాములునాయుడు, చెల్లెంపేట, బలిజిపేట మండలం

మీకు మంచి జరిగితే ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న నాగేశ్వరరావు, తదితరులు

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన వారంతా రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా జోగారావును, ఎంపీగా తనుజారాణిని గెలిపించాలని జిల్లా వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వి.నాగేశ్వరరావు కోరారు. మండలంలోని జానుమల్లువలసలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కె.గణేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలతో తామంతా లబ్ధిపొందామని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న రుణం తీర్చుకుంటామని గ్రామస్తులు ముక్తకంఠంతో చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ మామిడి బాబ్జీ, స్థానిక సర్పంచ్ వై.వెంకటనాయుడు, నాయకులు వై.అప్పలనాయుడు, వై.జగన్నాథంనాయుడు, వై.రాధమ్మ, శివున్నాయుడు, పారినాయుడు, గాదెలవలస సర్పంచ్ బొన్నాడ అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.

సందడిగా గ్రామదేవత సంబరాలు

భామిని: మండలంలోని బత్తిలిలో ముత్యాలమ్మ గ్రామ దేవత సంబరాలు మంగళవారం సందడిగా సాగాయి. బత్తిలి కొత్త కాలనీ వాసులు సామూహికంగా చేపట్టిన గ్రామ దేవత సంబరాల్లో భాగంగా మహిళలు కోలాటం ప్రదర్శించారు. ఎడ్జోడు సుందరంగా అలంకరించుకొని డప్పు వాయిద్యాలకు అనుగుణంగా నృత్యాలు చేసి అలరించాడు. అమ్మవారికి నైవేద్యంగా తెచ్చిన ప్రత్యేకంగా అలంకరించిన భారీ నెయ్యిల ప్రసాదం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.